క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వేల్పుల



పెనుగంచిప్రోలు: వైఎస్సార్‌సీపీ రాష్ట్రఅధికార ప్రతినిధిగా పెనుగంచిప్రోలుకు చెందిన నెడ్‌క్యాప్ మాజీ చైర్మన్ వేల్పుల రవికుమార్ నియమితులయ్యారు. ఈమేరకు గురువారం రాత్రి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామకపత్రం అందినట్లు రవికుమార్ శుక్రవారం తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన వివరించారు.

ఉన్నత విద్యతో మంచి భవిష్యత్



మక్కపేట(వత్సవాయి): విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని బాపట్ల వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు కె.శ్రీనివాసులు, వి.సీతారామ్‌బాబు సూచించారు. గ్రామీణ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదువుకోవాలన్నారు. ఉన్నత విద్యతోనే భవిష్యత్‌లో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. చదువుతో దేనినైనా సాధించేశక్తి వస్తుందని చెప్పారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ఆసక్తిని గమనించి ఆ రంగంలో వారిని ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. పాఠశాల హెచ్ఎం చిత్రాల వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

అన్నవరం(జగ్గయ్యపేట): ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యా సంవత్సరానికి సంబంధించిన సిలబస్‌ను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంఈవో రవీందర్ ఆదేశించారు. మండలంలోని అన్నవరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. గణితం సబ్జెక్టును వినూత్న రీతిలో బోధన చేస్తున్న పాఠశాల గణిత ఉపాధ్యాయుడు గోవిందన్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పాఠ్యాంశాలను బోధించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శ్రీదేవి, విజయలక్ష్మి, పుష్పవల్లికి సూచించారు.

బహుమతులు అందజేత



కంచికచర్ల: దివ్యాంగ చిన్నారులను తల్లిదండ్రులు తప్పకుండా పాఠశాలకు పంపించాలని కంచికచర్ల జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సుబ్బారెడ్డి కోరారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులకు నిర్వహించిన ఆయా పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఆర్పీ రాజు, స్పెషల్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు షేక్ ఇస్మాయేల్, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



బత్తినపాడు(కంచికచర్ల):మండలంలోని బత్తినపాడులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఉద్యోగి, గ్రామానికి చెందిన మాదాసు రవీంద్రరావు పాల్గొన్నారు. విగ్రహం ఏర్పాటుకు ఆయన నాలుగుసెంట్ల స్థలాన్ని అందజేశారు. విగ్రహ కమిటీ సభ్యులు మాదాసు సురేష్, నందిగామ రూరల్ సర్కిల్ సీఐ డీ చవాన్, ఎస్ఐ బోనగిరి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

బలుసుపాడు(జగ్గయ్యపేట అర్బన్): మండలంలోని బలుసుపాడులో స్థానిక ఆర్‌సీఎం చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘస్తులు, ఆర్‌సీఎం సిస్టర్లు గ్రామంలో ఊరేగింపుగా ఇంటింటికి వెళ్లి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఫాదర్ దావీదు, సునీత, ఉపదేశులు అలోషియస్, ఫిలిప్, మధు, శివ, సంఘపెద్దలు ఉప్పుతోళ్ల బాలస్వామి, మేరి వినీత, కొరివి బాబురావు, గండమాల సురేష్, పోలంపల్లి దావీదు, మరియదళ సభ్యులు, సంఘస్తులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతున్న మాజీఎమ్మెల్యే జగన్‌మోహనరావు



పేటలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న తన్నీరు నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు



జుజ్జూరులో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



స్టీల్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో...

నందిగామటౌన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని నందిగామ మాజీఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో శుక్రవారం బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.అంబేడ్కర్ చిత్రపటం, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ దేశానికి అంబేడ్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన హయాంలో రాజ్యాంగాన్ని గౌరవించేలా పాలన సాగించి, అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలను అందించారని గుర్తుచేశారు. అంబేడ్కర్‌కు నివాళులర్పించిన వారిలో నందిగామ ఎంపీపీ ఆకుల హనుమంతరావు, మాజీ ఎంపీపీ అరిగెల సుందరమ్మ, పార్టీ కన్వీనర్లు మంచాల చంద్రశేఖర్, దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, రామిరెడ్డి శీతయ్య, తోట అంజారావు, షేక్ యాకుబ్‌అలీ, బండారు వెంకట్రావ్, పెసరమల్లి సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిటాలలో..

కంచికచర్ల: మండలంలోని పరిటాల గ్రామసచివాలయం వద్ద శుక్రవారం అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి అరుంధతీయ సేవా సమితి కన్వీనర్ వేముల శ్రీకర జీవరాజు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు యద్దనపూడి సురేష్, యద్దనపూడి కృష్ణారావు, వేములు శ్రీధర్, వేముల చినకోటేశ్వరరావు వేముల మరియన్న పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు: దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కే దక్కుతుందని ఎంపీపీ మార్కపూడి గాంధీ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్‌కు నివాళులర్పించినవారిలో ఎంపీడీఓ జి శ్రీను, ఏఓ సిద్ధిరెడ్డి, ఈవోపీఆర్‌డీ వై.సుబ్బారావు, సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా శ్రీతిరుపతమ్మవారి ఆలయం కల్యాణ కట్ట వద్ద క్షురకులు అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఽ కొలిపాక బ్రహ్మం, రాము, ఏలూరు శ్రీనివాసరావు, కొలిపాక కృష్ణ, ఏలూరి గోపి, కృష్ణ పాల్గొన్నారు.

పేట సీఐ కార్యాలయంలో..

జగ్గయ్యపేట: స్థానిక సీఐ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి సీఐ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్ఐలు రాజు, వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వీరులపాడు మండలంలో..

వీరులపాడు: సామాజిక అసమానత, అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎంపీపీ కోటేరు లక్ష్మి అన్నారు. అంబేడ్కర్‌లో వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని పెద్దాపురంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, ఉప సర్పంచ్ బవిరెడ్డి లక్ష్మీ, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల ప్రసాద్, మాజీ చైర్మన్ కోటేరు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. జుజ్జూరులోని అంబేడ్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు హుసేన్, లాల్ అహ్మద్‌గౌస్, పల్లెకంటి విల్సన్, కార్ల్‌మార్క్స్, కార్యదర్శి మీర్జావలి, తదితరులు పాల్గొన్నారు.



పేటలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య, నాయకులు



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న పేట మున్సిపల్ కమిషనర్ రామ్మోహనరావు, ఉద్యోగులు

పేటలో నివాళులర్పించిన నేతలు..

జగ్గయ్యపేటఅర్బన్: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలకనుగుణంగా పనిచేసిన ప్రభుత్వంగా మాజీసీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయిందని వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. పట్టణ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు. స్థానిక రైతుబజారు వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా తన్నీరు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాల సాధనలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అణగారిన కులాల అభ్యున్నతి కోసం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. అంబేడ్కర్‌కు నివాళులర్పించిన వారిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు వట్టెం మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నీసా ఫిరోజ్, పట్టణ మాజీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్, జిల్లా ప్రధానకార్యదర్శి చల్లా వైకుంఠరావు, జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి షేక్ జుబేర్, విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, న్యాయవాది సత్యశ్రీనివాస్, పార్టీ జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు, ఎస్సీసెల్ రాష్ట్ర నాయకులు కన్నమాల శామ్యూల్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ నర్సింహారెడ్డి, జవ్వాజి నరసింహారావు, నాయకులు ఉపేందర్‌రెడ్డి, వేముల విజయ్, గోగుల వెంకయ్య, బీఎస్ఎన్ఎల్ రామారావు, గంగోలు వినోద్, బీమవరం రమేష్, పణితి స్వామి, ఎండీ.సిరాజ్ ఉన్నారు.

స్టీల్ ప్లాంట్‌లో...

స్థానిక విశాఖ స్టీల్ ప్లాంట్ టౌన్‌షిప్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు నివాళులర్పించారు. జీఎం మైన్స్ సుందర్‌కుమార్, అసోసియేషన్ అధ్యక్షుడు రామచంద్ర నాయక్, జేఎల్ఎం ఇన్‌చార్జ్ నాగరాజు, కిరణ్‌కుమార్‌సింగ్, రామకృష్ణ, ముకుంద విశ్వాసరావు, విజయకుమార్, డీఏవీ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహనరావు, ఉద్యోగులు పూలమాలలు వేసినివాళులర్పించారు. మున్సిపల్ అధికారులు, సచివాలయ సెక్రటరీలు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే తాతయ్య

జగ్గయ్యపేటఅర్బన్: స్థానిక సత్యనారాయణపురంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భావితరాలకు స్ఫూర్తి ప్రదాత అని ఆయన కొనియాడారు. కూటమి నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం శ్రీరఘురాం తన నివాసంలో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపాగ సుందరరావు పాల్గొన్నారు. రైతుబజారు, క్రిస్టియన్‌పేటలోని అంబేడ్కర్ విగ్రహాలకు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేడ్కర్ అని పేర్కొన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆనందసాయి ఆలయం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి బీఎస్పీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొడమల ప్రభుదాసు నివాళులర్పించారు. ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు కేవీ.రత్నం, మహిళా అధ్యక్షురాలు హెప్సిబా, యూత్ నాయకుడు రాహుల్, మండల అధ్యక్షుడు కె.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్(ఏఐసీసీ) ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా గుడి వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఏఐసీసీ నియోజకవర్గ అధ్యక్షుడు, దళిత క్రైస్తవ నాయకులు కూరపాటి దయ నివాళులర్పించారు. ఎస్సీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పరిటాలలో నివాళులర్పిస్తున్న నాయకులు



పెనుగంచిప్రోలులో అంబేడ్కర్‌ను నివాళులర్పిస్తున్న ఎంపీపీ గాంధీ, అధికారులు



అమ్మవారి ఆలయం కల్యాణకట్ట వద్ద అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న క్షురకులు

కేంద్రీయ విద్యాలయం ప్రారంభానికి అనుమతులు

- ఫలించిన మొండితోక సోదరుల కృషి..
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



త్వరలో తరగతులు ప్రారంభం కానున్న నందిగామలోని కేంద్రీయ విద్యాలయం

నందిగామ టౌన్: నందిగామ ప్రాంత విద్యార్థులకు ఇకనుంచి జాతీయస్థాయి విద్యాబోధన అందనుంది. తాజాగా కేంద్రీయ విద్యాలయాల ప్రారంభోత్సవానికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపినట్లు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ శుక్రవారం రాత్రి ట్విట్టర్ ద్వారా ప్రకటించింది. త్వరలో నందిగామ కేంద్రీయ విద్యాలయంలో తరగతులు ప్రారంభంకానున్నాయి. దీంతో మాజీఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ కృషి ఫలించినట్లయింది. నందిగామలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు మొండితోక సోదరులు ఇద్దరూ విశేషంగా కృషిచేశారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ఆవశ్యకతను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వివరించడంతో పాటు కేంద్రప్రభుత్వం దృష్టికి సైతం తీసుకెళ్లారు. ఆ సమయంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 85 కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేయగా మన రాష్ట్రానికి ఎనిమిది విద్యాలయాలు మంజూరయ్యాయి. అందులో ఒకటి నందిగామకు కేటాయించడం విదితమే.

రూ.74లక్షల వ్యయంతో వసతులు..

నందిగామకు కేంద్రీ విద్యాలయం మంజూరు కావడంతో పట్టణంలోని వెలుగు కార్యాలయాన్ని విద్యాలయానికి తాత్కాలిక భవనంగా ఏర్పాటు చేశారు. ఆ భవనంలో రూ. 74 లక్షల వ్యయంతో విద్యార్థులకు అవసరమైన కేంద్ర ప్రభుత్వ ప్రమాణాలకు అనువుగా అన్ని వసతులు కల్పించారు. నందిగామ ప్రాంత నిరుపేద విద్యార్థులకు జాతీయస్థాయి విద్యా బోధన అందించాలనే సంకల్పంతో నందిగామకు కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేయించడమే లక్ష్యంగా మొండితోక సోదరులు పని చేయగా, కేంద్రీయ విద్యాలయం ఓపెనింగ్‌కు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేయడంతో ఈ ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నందిగామలో జాతీయ స్థాయి విద్యాలయం ఏర్పాటు డాక్టర్ జగన్‌మోహనరావు, డాక్టర్ అరుణకుమార్ కృషి ఫలితమేనంటూ నియోజకవర్గ విద్యావేత్తలు, మేధావులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

నందిగామకే తలమానికం ఈ విద్యాలయం..

ప్రతిష్టాత్మకమైన కేంద్రీయ విద్యాలయం మంజూరుతో నందిగామలో తొలి జాతీయ విద్యాసంస్థ ఏర్పాటు కానుంది. ఇప్పటివరకు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు ఉండగా, నిరుపేద విద్యార్థులకు సైతం ఇకనుంచి జాతీయ స్థాయి విద్యా బోధన అందనుంది. ఏది ఏమైనప్పటికీ నందిగామలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో జాతీయస్థాయి విద్యాబోధన కోసం ఎదురుచూస్తున్న ఈ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల కల సాకరమైనట్లేనని చెప్పవచ్చు.

రెవెన్యూ సదస్సులకు 35 అర్జీలు



గోపినేనిపాలెంలో అర్జీ అందజేస్తున్న మహిళా రైతు

గోపినేనిపాలెం(వత్సవాయి):గ్రామాల్లో నెలకొన్న భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు వత్సవాయి మండల ప్రత్యేకాధికారి య శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని గోపినేనిపాలెం గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ 18 అర్జీలు అందజేశారు. సర్పంచ్ బాణావతు శ్రీనివాసరావు, ఎంపీటీసీ హుస్సేనీ, తహసీల్దార్ ఎస్ నరసింహరావు, డీటీ కె.ప్రభుకుమార్ పాల్గొన్నారు.

గొట్టుముక్కలలో..

గొట్టుముక్కల(కంచికచర్ల):మండలంలోని గొట్టుముక్కల గ్రామ సచివాలయంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. పట్టాదారుపాస్‌పుస్తకాలు, కొలతలు, భూహద్దుల్లో తేడాలను సరిచేయాలని కోరుతూ 11మంది రైతులు అర్జీలు అందజేసినట్లు తహసీల్దార్ పి.జాహ్నవి తెలిపారు. సర్పంచి తుల్లిమిల్లి రాజకుమార్, ఉపసర్పంచి గుదే రంగారావు, డీటీ మానస పాల్గొన్నారు.

నందిగామ మండలంలో...

నందిగామటౌన్: మండలంలోని కొణతమాత్మకూరులో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రత్యేకాధికారి ఉమాదేవి, సర్పంచ్ మేడా కోటేశ్వరరావు, నాయకులు జవ్వాజి భాస్కరరావు, సీడీపీవో భాగ్యరేణుక, రైతులు పాల్గొన్నారు.

వీరులపాడు మండలంలో..

వెల్లంకి(వీరులపాడు): మండలంలోని వెల్లంకి గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆయా భూసమస్యల పరిష్కారం కోరుతూ రైతులు, అధికారులకు ఆరు అర్జీలు అందజేశారు. తహసీల్దార్ హుస్సేన్, డీటీ నాగరాజు, సర్పంచ్ హుసేన్‌బీ, ఎంపీటీసీ సభ్యురాలు వేమిరెడ్డి కోటేశ్వరి, చంద్ర సురేష్, నాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాం

జిల్లా ఖజానా అధికారి రవి



మాట్లాడుతున్న జిల్లా ట్రెజరీ అధికారి రవి

కంచికచర్ల : స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో శుక్రవారం పెన్షనర్ల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ట్రెజరరీ అధికారి ఎ.రవి మాట్లాడుతూ పెన్షనర్లు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. పెన్షనర్లకు రావలసిన బకాయిలను అలస్యం చేయకుండా వెంటనే అందజేస్తామన్నారు. అనంతరం సంఘ నాయకులు రవిని ఘనంగా సత్కరించారు. పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు సానె రామ్మోహనరావు, కంచికచర్ల, నందిగామ సబ్ ట్రెజరరీ అధికారులు టీఓ కృష్ణారావు, కాకాని నాగేశ్వరరావు, సంఘ కార్యదర్శి ముండ్లపాటి పోతురాజు, నాయకులు నాగేశ్వరరావు, పెద్దినీడి కోటేశ్వరరావు, సీహెచ్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపుపై ఎక్సైజ్ పోలీసుల దాడి

వీరులపాడు:మద్యం బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ అష్రఫున్నిసా బేగం హెచ్చరించారు. మండలంలోని నరసింహారావుపాలెం గ్రామంలో బెల్టుషాపు నిర్వహిస్తున్నారనే సమాచారంతో శుక్రవారం ఆమె తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన లంకోజి అరుణ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి ఏడు మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు.

ముగిసిన క్రీడా పోటీలు



జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని జీవీజే జెడ్పీ బాలుర హైస్కూల్‌లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) ఆధ్వర్యంలో బాల చైతన్య స్ఫూర్తి పేరుతో క్రీడాపోటీలు శుక్రవారం ముగిశాయి. కబడ్డీ, షార్ట్‌పుట్ ఫైనల్ మ్యాచ్‌లను ఎమ్మెల్యే తాతయ్య తిలకించారు. ఆయా పోటీల విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నందిగామటౌన్: స్థానిక కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్-2025 క్యాలెండర్‌ను న్యాయవాదులతో కలిసి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద్రు బాబు విద్యాసాగర్ శుక్రవారం ఆవిష్కరించారు. న్యాయవాదులు మన్నెం నారాయణరావు, రామకృష్ణ, షేక్ కరిముల్లా, మట్టా ప్రసాద్, దర్శి అర్జున్, నంద్రు శ్రీరామ్మూర్తి, కన్నెకంటి జీవరత్నం, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న రాష్ట్ర నోడల్ అధికారి శ్రీనాథ్‌రెడ్డి

పరిటాల(కంచికచర్ల): గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులను సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయ రాష్ట్ర నోడల్ అధికారి శ్రీనాథ్‌రెడ్డి సూచించారు. కంచికచర్ల మండలం పరిటాల గ్రామ సచివాలయంలో గ్రామ పంచాయతీ స్పాటియల్ డవలప్‌మెంట్ ప్లాన్(జీపీఎస్‌డిపి)తయారీ భాగస్వాములైన స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ పంచాయతీరాజ్‌శాఖ దేశవ్యాప్తంగా 14రాష్ట్రాలలో 34 గ్రామ పంచాయతీలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా మనరాష్ట్రంలో పరిటాల, తేలప్రోలు పంచాయతీలు ఎంపికయ్యాయని వివరించారు. జిల్లా పరిషత్ సీఈఓ కన్నమనాయుడు మాట్లాడుతూ ఎంపికైన గ్రామాల్లో సమస్యల గుర్తింపు, మౌలిక సదుపాయాలు కల్పనకు డ్రోన్ ద్వారా సర్వే చేసినట్లు వివరించారు. కార్యక్రమానికి సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న అధ్యక్షత వహించగా, డీపీఓ లావణ్యకుమారి, జిల్లా కోఆర్డినేటర్ బాలాజీ, ఎస్పీఏ ప్రొఫెసర్ అనురాగ్, రాజకుమారి, భార్గవ తేజ, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఈఓపీఆర్డీ బొజ్జగాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

జగ్గయ్యపేట అర్బన్: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి తలకు తీవ్ర గాయాలైన ఘటన పట్టణ సమీపంలోని 65వ నంబరు జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. తొర్రగుంటపాలెంకు చెందిన హుస్సేన్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో రోడ్డు పక్కన పడిపోయాడు. ఆ సమయంలో సర్వీసు రోడ్డులో వస్తున్న వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మనోహర్ బాధితుడిని గమనించారు. 108 వాహనం అందుబాటులో లేకపోవడంతో స్థానికుల సాయంతో ఆటోలో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.

రైతుబజారు పరిశీలన

నందిగామ టౌన్: పట్టణ ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలలోనే వేయాలని నందిగామ కమిషనర్ రమణబాబు సూచించారు. పట్టణంలోని మెయిన్ రోడ్డు, సీఎం రోడ్డులతోపాటు రైతుబజారును శుక్రవారం ఆయన పరిశీలించారు. రైతుబజారులోని చెత్తను విధిగా చెత్త కుండీలలోనే వేయాలని వినియోగదారులకు సూచించారు.ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది ఉన్నారు.